అన్ని చర్మ వ్యాధులకు
అమృతాంజన్
వారి
తామరమందునే
వాడండి!

ఆంధ్రపత్రిక

అన్ని నొప్పులకు
అమృతాంజనము
-60-
సంవత్సరముల
నువచే పరీక్షింపబడి!

319078

THE ANDHRA PATRIKA · MADRAS సంపుటం 42. సంచిక 106 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 16-7-1955 Reg. No. M. 1118 6 పేజీలు వెల 1 అణా

నీటితీరువ, పల్లపుభూముల శిస్తు హెచ్చించక తప్పదు

ఒకటి తర్వాత ఒకటి!

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నంపూట ఒక గ్లాసు పండ్ల రసం ఇవ్వడానికి మధ్య ప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

సైనిక సంధులవల్ల శాంతికి ముప్పు

ఈజిప్టు వైదేశిక మంత్రి స్పష్టీకరణ

న్యూయార్క్, జూలై 14: పరస్పర రాజ్యభూతాల ఏర్పరచు కోవడం, లేదా పంధులవగైరా చేసుకోవడం నిజానికి సహాయ సహకారాలకై ఉద్దేశింపబడినవి కాదనీ, ఒకరికొకరు కొత్త కొత్తవి చేరాయించడానికి బలవిధానం కొనసాగించడానికి మాత్రమే అనీ, దానికి తాజాగ ఎవ్వడూ వ్యతిరేకించే వీలు తాజాగ విదేశాంగమంత్రి మహమ్మద్ ఫౌజీ చేసినట్టు విలేకరులతో అన్నారు.

సైనిక సంధులు శాంతికి భంగకరమని చెప్పారు- పశ్చిమ జర్మనీ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ఇటీవలయుద్ధం చేసి కష్టపడ్డ మన దేశం మరొక యుద్ధానికి గురి కాలేదు!" అని అయన ప్రశ్నించారు.

ప్రతి విద్యార్థి ఆరు భాషలు నేర్చుకోవాలి

సెకండరీ స్కూళ్లలో ఇంగ్లీషు వుండి తీరాలని మధ్యభారత్ ఉపసంఘం సిఫార్సు

ఇందూరు, జూలై 14: హైయర్ సెకండరీ పాఠశాలల్లో ఇంగ్లీషును నిర్బంధంగా బోధించాలని మధ్యభారత్ సెకండరీ విద్యా సంఘంవారికి వారు నియమించిన ఉపసంఘంవారు సిఫార్సు చేశారు. ప్రతి విద్యార్థి ఆరుభాషలు నేర్చుకోవాలని కూడా వీరు సలహా ఇచ్చారు.

ఈ సెకండరీ విద్యాసంఘంవారు గుర్తించిన ప్రతిరకం పాఠశాలలోను ఇంగ్లీషును నిర్బంధంగా బోధించాలని, 11-17 యేండ్లమధ్య వయస్కులైన విద్యార్థులందరికీ ఇంగ్లీషుమధ్యమించితీరాలనీ, ఇందులో గుర్తించిన దురభిమానాలు పెట్టుకోవడం తగదనీ, అంతర్జాతీయ వాదము, ప్రపంచ సహకారము వృద్ధి అభివృద్ధిన్న ఈ రోజుల్లో ఇంగ్లీషును నేర్చడం అత్యవసరమనీ ఈ సంఘం వారు తమనివేదికలో పేర్కొన్నారు.

మధ్యభారత్ మాతృభాషగా గుజరాతీని వీరు గుర్తించారు. ఒక్కొక్క విద్యార్థి ఆరుభాషలను నేర్చుకోవడమన్నది, అది ఆచారధ్యేయం కాదనీ, అట్లా కష్టపడి బహుభాషలను బోధిస్తే, వారు బహు భాషావిశారదులుగా రూపొందుతారని కూడా వీరు తమ నివేదికలో నిశ్చయించారు.

సెకండరీ విద్యాపద్ధతిని గూర్చి వీరు చాలా లక్ష్యణాన్నిచ్చారు. ఇందులోయార్ సంఘం నివేదికను ఆమోదించారు.

ఆడపిల్లలకు మగపిల్లలకు వేరు వేరుగా పాఠశాలను నడిపడమే ఉచితమని తగిన కారణాలతో తగిన సౌకర్యాలు ప్రమాణీకరించినా, ఆడపిల్లలకు మగపిల్లలకు ఒకేపాఠశాలలో చదువు ఇవ్వడం తగదనీ కూడా వీరు భావిస్తున్నారు.

ఆస్కాట్ గుర్రపు పందెం మైదానంలో పిడుగుపాటు

ఒకనిమరణం, 30 మందికి గాయాలు

ఆస్కాట్ (బెర్క్‌షైర్, యింగ్లండ్), జూలై 14: ప్రసిద్ధమయిన ఆస్కాట్ గుర్రపు పందెపు మైదానంలో నేడు పందెం జరుగుతుండగా చూస్తున్న జనసమూహం పిడుగు పడి, ఒక ప్రేక్షకుడు మరణించాడు. 30 మందికి గాయపడ్డారు. పిడుగు దెబ్బకు చుట్టుపక్కలనున్న జనం చాలామంది విసిరి నేలకు కొట్టబడ్డారు. ఆ ఆదటు మరి కొంతమందిని ఒక్క దెబ్బన పైకి గాలిలోకి ఎగరేసి కిందపడేసింది.

పందెపు జారీ మధ్యభాగంలో జనం కూర్చునేచోట ఈ పిడుగు పడ్డది. ఈ చోటు రాజకుటుంబానికి ఏర్పాటయిన ప్రత్యేకానికి దూరంగా ఎదురుగా వున్నది. తుపాకీ కూడా ఎలిజబెత్ రాణి ఇక్కడికి రాలేదనిన్నది కాని, మరియాలు అలజడిపడకుండా తప్పించి, బకింగాం ధవళంలో కొనుక్కొలు అతిథులకు జరిగిన విందులో పాల్గొన్నది. ఈ పిడుగుతో పాటు తడిగాలు కూడా పడని అంతకు ముందు కుంభవర్షం కుమ్మరించింది.

పిడుగు మొదట ఆ పక్కనే ఎత్తుగా ఉన్న తీగకంచెను తాకి, ఆ వెంటనే జనం మీద విరుచుకుపడ్డది. పిడుగు అదుపు 200 గజాల మేరకు వ్యాపించింది.

కెన్యా పడవ ప్రమాదంలో 30 మంది మృతి

నైరోబీ జూలై 14 కెన్యాలో మొంబాసా నిండుమునిగి ఓరియా పరగ్వులో నేడు ఒక లాంచి మునిగి పోవటంవల్ల కనీసం 30 మంది మరి పోయి ఉంటారని తెలుస్తున్నది.

ఆపరగ్వులో ఉన్న దయ్యాలలంకలో ఆదివారంనాడు జరిగిన ఇంటర్ మెంట్ కాంక్ అధికారి ఒక ఆస్ట్రేలియన్ జాతీయుడు కొంత మంది ఆఫ్రికన్ వాళ్ళనూ, వాళ్ల కుటుంబాలను, కొద్దు కూలీ పనిచేసే కైదీలనూ తీసుకుని ఆలాంచిలో వస్తుండగా యీ ప్రమాదం జరిగింది. ఆ ఫ్రికన్ల సంఖ్య 50 ఉంటుందనీ, అందులో ఇద్దరు స్త్రీలూ ఉన్నారనీ తెలుస్తున్నది. కైదీలు చాలామంది ఒడ్డుకు చేరారు గాని, వార్డర్లు అధికారి మరణించారు.

విక్టోరియా సరస్సు కెన్యా, యుగాండా, టాంగన్యికాలనరిహద్దుల్లో 200 మైళ్లు పొడుగు, 150 మైళ్లు వెడల్పుగల మంచినీటి సరస్సు ప్రపంచంలోగల పెద మంచినీటి సరస్సుల్లో రెండవది. నెలరోజుల యిందులో పడ్డట్టుంది.

మాస్కోలో హోషిమిన్

లండన్, జూలై 15 ఉత్తర వియత్నాం ప్రభుత్వాధ్యక్షుడు డాక్టరు హోషిమిన్ నేడు పోలియట్ అధ్యక్షుడు మార్షల్ వొరోషిలోవ్ సహకారాలను కుదుర్చుకున్నారు. ఈ సమావేశంలో పోలియట్ విదేశాంగమంత్రి మాలటోవ్ కూడా పాల్గొన్నారు.

ఆ తరువాత హోషిమిన్ పోలియట్ ప్రధాని బుల్గానిన్‌ను కలుసుకున్నారు ఆ సమావేశంలోకూడ మాలటోవ్ పాల్గొన్నారు.

బడ్జెట్‌పై చర్చకు ముఖ్యమంత్రి సమాధానం

భూమిశిస్తుపై సర్‌ఛార్జి కూడా విధిస్తామని వివరణ

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

కర్నూలు, జూలై 14: "నీటి తీరువ, మాగాణి శిస్తు హెచ్చించాలనే సంకల్పం విరమించుకోవడం ప్రభుత్వానికి సాధ్యంగాదు," అని ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఈ సాయంకాలం శాసనసభలో నిర్మొగమాటంగా చెప్పారు.

ఆంధ్రరాష్ట్రం, తన ఆదాయాన్ని పెంపొందించుకోవడానికి కాయకష్టులా తంటాలు పడుతున్నది, అయినా కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరంగానే ఉన్నది అని ప్లానింగు కమీషనుకు కేంద్ర ప్రభుత్వానికి సమ్మతం కలగాలంటే ఈ పన్నుల హెచ్చింపు తప్పదు అని ముఖ్యమంత్రి అన్నారు.

"కొత్త పన్నులకు ప్రజలు సంసిద్ధులు కాకపోతే, కేంద్ర ప్రభుత్వంనుంచి తగినంత సహాయం పొందే అవకాశం అట్టే ఉండదు. భూమిశిస్తుపై సర్‌ఛార్జీ విధించడానికి, పూర్వ ప్రభుత్వం ఒక బిల్లు ప్రకటించింది త్వరలో ఆబిల్లుగూడా ప్రతిపాదించ దలచాను. కాబట్టి, బలపరచడానికి సిద్ధంగా ఉండాలి" అని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

వ్యవసాయాదాయం మీద పన్ను వేస్తే, అశేషదాయంలభించదన్నారు. అమ్మకం పన్ను సమస్య విషయంలో ప్రభుత్వం అప్రమత్తగానేవుని, చేయవలసిన కట్టుదిట్టాలు చేస్తూనే ఉన్నదని సమస్యలోగల లోపాలు సవరించడానికి కమర్షియల్ టాక్స్ అధికారులకు సహాయంగా ఉండేందుకు, ఒక అదనపు కోర్టు సంఘాన్ని నియమించడ దలచామని ముఖ్యమంత్రి చెప్పడించారు. ప్రభుత్వం లోని వివిధశాఖలలో దుర్వినియోగాలను అరికట్టడానికి, వివిధశాఖల ఉద్యోగుల సహకారం ఏర్పాటు చేయదలచామని చెప్పడించారు. ప్రభుత్వ ద్యోగంలో ఉన్నవారిని తిగ్గించడం ఎంతో విచారకరమైన పనిగాదన్నారు.

ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు రేపు సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలపై చాలసేపు సాధారణ చర్చపై సమాధానమిస్తూ, పైవిషయాలు పెడ్డించారు. గోపాలరెడ్డిగారికి ముందు ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు మాట్లాడుతూ, పేదవాళ్లపై కొత్త పన్నులు వేయడం న్యాయంగాదనీ, ప్రతిపక్ష సభ్యులేగాక, ప్రభుత్వ పక్షంలో కూడా పలువురు వ్యతిరేకించిన, కొత్త పన్నులను ప్రభుత్వం విరమించుకోవడం సుందరమని అన్నారు.

ప్రతిపక్ష నాయకుని ప్రసంగం, ముఖ్య మంత్రి సమాధానం అయిన తర్వాత శాసనసభ సమావేశం 18 వ తేదీవరకు వాయిదా పడింది. ఆరోజు నుంచి, బడ్జెట్ పద్దులపై ఓటింగు జరుగుతుంది.

ముఖ్యమంత్రి సమాధానం

"విదేశాలలో శాంతిసందేశం వినిపించి దిగ్విజయ యాత్ర ముగించుకొని తిరిగి వచ్చిన భారత ప్రధాని నెహ్రూగారు ధన్యవాదాలు అర్పించి, బడ్జెట్ చర్చపై ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు ఇలా సమాధానమిచ్చారు.

"కాలంతో కాలపాటు తర్క జరిగింది చాలా సంతోషం బడ్జెట్ ప్రసంగం తెలంగాణలో చేస్తే బాగుండేదని కొందరయ్యగారు చెప్పారు. అలా చేయడానికి సెక్రటేరియట్ లోనూ క్రెడిట్ లోనూ కొన్ని యిబ్బందులున్నవి. ఇంకా కొంతకాలం పడుతుంది. కాబట్టి కనీ మేధావి నిపేదశేళ్ల లోపల కర్ణాటకలో ముద్రణ కాలేదు. పరిపాలనా నిపేదశ విషయాలలోనూ, యిదే యిబ్బంది. ఇటువంటివిషయాలలో కొంచెము శాంతి వహించాలి.

ప్రభుత్వం సంకల్పించిన కొత్త పన్నులను చాలామంది సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. వ్యవసాయము ప్రధాన వృత్తిగా కలిగి, ప్రజలలో మాటికి 80 మంది రైతులుండే ఆంధ్రలాంటి రాష్ట్రాలలో, ఏ కొత్తపన్ను సంకల్పించినా విధిగా అది రైతులపై పడుతుందన్న సంగతి గ్రహించాలి. ప్రభుత్వం తలపెట్టినటి తీర్వాయగా నిధులు హెచ్చింపుతల్లో, 40 లక్షలయ్యా. మాత్రమేగదా అచ్చేది. రైతులకు ఇదేమంత పెద్దభారంగా ఉండదు. అదిగాక, ఈ పన్నులహెచ్చింపు, పెట్టుప్రాంతాల రైతుల మీదపడవు. ప్రభుత్వం కల్పించిన ఇరిగేషన్ పథకాలు మరియు గిడుగు మొదలగు భాగపడిన డెల్టా ప్రాంతాల రైతులపైనే పడుతుంది కాగ్య వంతులైన రైతులు కొంతత్యాగానికి సిద్ధపడి, అదనపు పన్నులు భరించాలి."

"మిగతా పన్నులను అంటే పన్నుల మిల్లుబట్టపై పన్ను అమ్మకంపన్ను హెచ్చింపు వగైరాలను చాలామంచుకు సభ్యులు ఆమోదించారు. ఈ పాము ధూములపై రైతువారీ శిస్తుల విధింపు కూడా ఒప్పుకొన్నారు. అలాంటప్పుడు నీటితీర్వ, మాగాణిశిస్తు పెంచే ప్రతిపాదనూచి కలవరపడడం మొదలుకు? పాము పాకాల్యాలవల్ల కాలు పడిన ప్రాంతాలకేగదా, యిది వర్తించేది. కాగ్య వంతులైన రైతులను, మిగతావారికంటె కొంచెం ఎక్కువ పన్నుకట్టండి అని అడిగితే దోషమే ముంది. అదిగాక, యీ నీటితీర్వ, మాగాణిశిస్తులు, కొన్ని దశాబ్దాలక్రితం నిర్ణయించి పట్టేవి. పునర్నిర్ణయం యింతవరకు జరుగలేదు. ఇరిగేషన్ ఖర్చులు ఎక్కువ పెరుగుతున్నవిగాని, ఆదాయంమాత్రం క్రమేణా తగ్గిపోతున్నది. కొన్నిచోట్ల పొగాకు పొలాలమీద నత్తే ఆదాయం 58 లక్షలనుంచి 1951 52 లో 19 లక్షలయ్యా. లక్ష పడిపోయింది. కృష్ణా డెల్టాలోగూడా అదేవిధంగా ఆదాయం తగ్గిపోయింది 51-52 లో నీటి తీర్వయా 1 కోటి 37 లక్షల ఆదాయం వచ్చింది.

1951-52 లో పాము పనులు పోనుగాక ప్రభుత్వం 78 లక్షలు ఖర్చు చేసింది కొంగా ప్రభుత్వానికి మిగిలిన ఆదాయం 49 లక్షలు మాత్రమే. ఇరిగేషన్ ప్రాజెక్టులకు, కాటిపోయినకు ప్రభుత్వం విశేషంగా డబ్బు ఖర్చు పెడుతున్నది. అనేక మెట్టప్రాంతాలు మాగాణి ప్రాంతాలుగా మార్చి, నీటి సరఫరా చేస్తామని హామీయిచ్చింది. ఆ ప్రాంతాల రైతులు, కొంత త్యాగం చేయడానికి సిద్ధపడితే, మెట్టప్రాంతాలు మాగాణి అవడంవల్ల పెరిగిన ఆదాయంలో కొంత ప్రభుత్వానికి చెల్లించడానికి ముందుకు రావాలి.

ప్రభుత్వ సహాయంగల్ల ఇలా లాభిపొందిన రైతులవద్దనుంచి కొద్దిమొత్తం ఆదనపు పన్నుగా ఆశిస్తేందుకు అన్యాయమా విద్యుచ్ఛక్తి, నివసయంమీద

(5 వ పేజీ చూడండి)

గోవా వ్యవహారం

ప్రధాని నెహ్రూతో ధేబర్ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 14: కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ ఇవాళ ప్రధాని నెహ్రూతో కలుసుకొని గోవా వ్యవహారాలగురించి ఇటీవలి సంఘటనల గురించి, కాంగ్రెసు సంస్థ నిర్వహణ వ్యవహారాల గురించి చర్చలు జరిపినట్లు తెలుస్తుంది. సుమారు 40 నిముషాలపాటు వీరిద్దరూ ఏకాంతంగా మాట్లాడుకున్నారు. ఈ చర్చల వివరాలు బయటపెడుతూ కాంగ్రెసు శ్రీ ధేబర్ నిరాకరించారు.

శ్రీ ధేబర్ రేపు ఉదయం తిరుచ్చిరి వస్తున్నారు.

గోవాపట్ల కాంగ్రెసు వైఖరి

కేంద్ర కాంగ్రెసు కార్యవర్గం ఈ నెల 28 వ తేదీ పోర్చుగీసువారు గోవా ఉద్యోగుల వ్యవహారాలను సింహావలోకనం చేస్తుందని తెలుస్తుంది. ఈ ఉద్యమంలో కాంగ్రెసు సభ్యులు పాల్గొనే విషయమై కాంగ్రెసు అనుసరిస్తున్న విధానాలను పునఃపరిశీలన చేస్తారని కూడా తెలుస్తుంది.

గోవాకు అంతర్జాతీయ వలంటీరు దళం

అక్టోబరునాటికి రాగలదని సోషలిస్ట్ యువజన మహాసభ అధ్యక్షుని ప్రకటన

బొంబాయి, జూలై 14: అక్టోబరు నెలలో గోవాలో సత్యాగ్రహం చెయ్యడానికి అంతర్జాతీయ వలంటీరు దళం ఒకటి వస్తుందని అంతర్జాతీయ సోషలిస్టు యువజన మహాసభ అధ్యక్షుడు శ్రీ నాథ్‌పాయ్ నేడు ఇక్కడ పేర్కొన్నారు.

ఈ వలంటీరు దళంలో ఇటాలి, ఇజ్రాయేల్, ఇండోనీషియా, ఆఫ్రికా, ఇంకా పరోపా దేశాలు కొన్నింటి నుంచి సోషలిస్టు యువజనులువచ్చి చేరతారని, ఇది ఎంత పెద్ద ఎత్తున జరుగుతుంది. అనేది మన ఆర్థిక పోషణమీద ఆధారపడి వుంటుందని నూనా శ్రీ పాయ్ వ్యక్తం చేశారు.

ఆగస్టు 15 న జరుగనున్న కార్యక్రమాన్ని గురించి నూనా అయన కొన్ని మాటలు చెప్పారు. ఆగస్టు 15 సత్యాగ్రహం పెద్ద ఎత్తున ప్రారంభమవుతుంది. ఇక్కడి కార్యకర్తలు, అక్కడ బయట రాష్ట్రాలవారు విడుకొంటారు, ఏమిచేస్తారు అన్నది అనవసరం. గోవాలోకి పోర్చుగీసువారు కైలోలగిపోయేదాకా ఈ సత్యాగ్రహం పొడుగుతూనే వుంటుంది అని అయన సలహా నిచ్చారు.

9 వ సత్యాగ్రహదళం

గోవా సత్యాగ్రహంలో పాల్గొనడానికిగాను తూనాలోంచి 9 వ బట్టు సత్యాగ్రహులు 116 మంది ప్రేడ్ యరానియన్ నాయకుడు ఎస్. ఎం. కాంబేడ్కర్ నాయకత్వాన గోవాలో ప్రవేశించడానికి బయలు దేరి వెళ్ళారు.

వీరిని పాకిస్థానులోకూడా తూనాలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ మహారాష్ట్ర కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పదేకాయి గోవాలో పోర్చుగీసువారి దుర్మార్గాలను ఖండించారు. గోవా ఇండియాలో కొనసాగుతున్న విషయాన్ని గోవనులే ఖచ్చితంగా తుదిచేస్తున్నారనినూనా అయన చెప్పారు.

ఆగస్టు 15 న ఉద్యమం

ఆగస్టు 15 న జరుగనున్న సత్యాగ్రహం నిమిత్తం దేశంలో అనేక ప్రాంతాలనుండి వలంటీర్లు గోవాలో ప్రవేశించేందుకు సాగు ఐయలు దేరుతున్నారు. ఈ సత్యాగ్రహోద్యమాన్ని గురించి గోవా ప్రజలకు తెలియజెప్పడానికి గోవా విమోచనసంఘంవారు కొంతమంది తమ వాలంటీర్లను రెండుజట్లుగా ఈ గోవాలోకి పంపించారు. వీరు వారంరోజులుగా పోలీసుల కళ్ళుగప్పి తిరుగుతూ గ్రామాల్లో ప్రచారంచేసిన అనంతరం పోలీసులు వీరిని పట్టుకొని, కొట్టి, పరిహద్దుల ఇవతలకు పడవేశారు. ఇక ఈ ఆగస్టు 15 న లేదీ సత్యాగ్రహంలో పాల్గొనడానికి బిల్వాప్రదేశ్ నుంచి ఒక సత్యాగ్రహదళం ఆగస్టు 9 వ తేదీనాడు బయలుదేరుతోంది. వీరికి రామ్మనోహర్ లోహియా నాయకత్వం వహిస్తారు. ఇంకోదళం కలకత్తాలోని ఆసియా స్వాతంత్ర్య పరిరక్షణసంఘం అధ్యక్షుడు బయలు

5 వ పేజీ చూడండి

తెలంగాణాలో ఐదు జిల్లాలకు విద్యుచ్ఛక్తి

జనవరినాటికి సరఫరా

నిజాంసాగర్, రామగుండం కేంద్రాలలో ఏర్పాట్లు

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

హైదరాబాద్, జూలై 13. నిజాంసాగర్, రామగుండం విద్యుదుత్పాదక కేంద్రాలనుండి విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు ఈ పంచవత్సరాంతానికి పూర్తిచేయడానికి చురుకుగా సన్నాహాలు జరుగుతున్నట్లు తెలియవచ్చింది

నిజాంసాగర్ విద్యుత్ కేంద్రం మొన్న జనవరి 26-న ప్రారంభింపబడింది. యంత్ర నిర్మాణ పూర్తవాడికాలు పూర్తి అయిపోయినా, ప్రధానానికి అవసరమైన ఏర్పాట్లు తెమలనందువల్ల ఇంతవరకూ విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభం కాలేదు. ఈ కేంద్రం ఉత్పత్తి ప్రారంభిస్తే హైదరాబాద్ నికందరాబాద్ నగరాలకు విద్యుచ్ఛక్తి పుష్కలంగా లభిస్తుంది. అలాగే రామగుండం కేంద్రం కరీంనగరం, వరంగల్లు, ఆదిలాబాద్, నల్లగొండ, మెదక్ జిల్లాలకు పశ్చిమ జనవరినుండి విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తుంది.

అసలు కారణం

నిజానికి, ఈరెండు కేంద్రాల నిర్మాణం ఏనాడో పూర్తి అయి, ఈ పంచవత్సరాంతంలోనాటికే విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభం అయి ఉండవలసింది. అయితే కొలంబో పథకం క్రింద ఆస్ట్రేలియా ప్రభుత్వం హైదరాబాద్‌కు పంపవలసిన అంగీకరించిన ఉక్కు పరికరాలు ఇతర సామగ్రులు అందలేదు దానితో నిర్మాణ కార్యక్రమం కాస్త మందగించింది. ఆయా యంత్ర పరికరాలకు రాష్ట్ర ప్రభుత్వం మార్గాంతరాలు దూచుకోవలసి వచ్చింది. కొంత ముందువరకు దిగుమతి చేసుకున్నారు. సంస్థాలు మొదలైనవి స్థానికంగా తయారు చేసుకోవడానికి ఉపక్రమించారు. ఇందు నిమిత్తం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక ఒక కర్మాగారం నెలకొల్పారు. ఈ కాదు అందులో 400 మంది పనిచేస్తున్నారు. హుసేన్ సాగర్ వద్దనూడా ఇటువంటి కర్మాగారమే ఒకటి నెలకొల్పారు.

ఇప్పుడు నిజాంసాగర్ కేంద్రం సరఫరా ప్రారంభం అయితే, హైదరాబాద్ సికందరాబాద్ నగరాలకు పాలీనా 4 కోట్ల యూనిట్ల విద్యుచ్ఛక్తి అదనంగా లభిస్తుంది. హుసేన్ సాగర్ సరఫరా యథా ప్రకారంగానే ఉంటుంది కాబట్టి, మున్ముందు స్థానిక పరిశ్రమలకు పుష్కలంగా విద్యుచ్ఛక్తి లభ్యం అవుతుంది అన్న మాట.

ఇప్పుడు నిజాం సాగర్, రామగుండం కేంద్రాల విద్యుచ్ఛక్తి సరఫరాచేయడానికి తీగలు తిరుగాయి వేయవలసి కాంట్రాక్టుల ఇప్పుడు తయారు చేస్తున్నారు.

రామగుండం కేంద్రం నిర్మాణ వ్యయం సుమారు 406 లక్షల వరకూ ఉంటుందని అంచనా. ఇది 87,500 కిలోవాట్ల శక్తిని ఉత్పత్తిచేస్తుంది.

చిన్నచిన్న పథకాలు

ఇదికాక, ప్రధాన పంచవర్ష ప్రణాళిక క్రింద, వివిధ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకై రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చిన్నచిన్న పథకాలు కూడా అమలు జరుపుతున్నది. వాటాపు 57 పట్టణాలూ గ్రామాలకు సరఫరా

5 వ పేజీ చూడండి

పంత్ శ్రీనగర్ ప్రసంగంపై పాకిస్థాన్ అధిక్షేపణ

ప్రధాన మంత్రుల సమావేశం త్వరగా జరగాలని ఘజ్నఫరలీఖాన్ సూచన

బొంబాయి, జూలై 14: కాశ్మీర్ భవితవ్యాన్ని గురించి భారత కేంద్ర మంత్రి పండిత పంత్ చేసిన ప్రకటనను గురించి పాకిస్థాన్ ప్రభుత్వం ఒక అధిక్షేపణను అందజేసినట్లు న్యూఢిల్లీలో పాక్ హైకమిషనర్ రాజా ఘజ్నఫరలీఖాన్ నేడు ఇక్కడ తెలియజేశారు.

రాజాఘజ్నఫరలీ ఢిల్లీనుంచి నేడు రాకుండ పోతూ ఇక్కడ ఆగారు. ఈ సందర్భంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పాకిస్థాన్ ఈ అధిక్షేపణ చేసే భారత ప్రభుత్వానికి అందజేయబడినట్లు ఆయన పేర్కొన్నారు.

పండితపంత్ కాశ్మీర్ వ్యవహారాన్ని గూర్చి చెల్లడించిన భావాలు విషయమై పాకిస్థాన్‌లో పత్రికలన్నీ పరిమర్శకాగా వ్యాఖ్యానాలు జారాయని, ఆ పత్రికలు ఈ విషయమై చాలా ఆందోళనను చెందుతున్నాయని నూనా ఆయన చెప్పారు.

భారత ప్రధానమంత్రి విదేశాలలో పర్యటనం ముగించుకొని వస్తారని గనుక ఇక ఈ రెండు దేశాల ప్రధానమంత్రుల సమావేశం ఏర్పాటయితే బాగుంటుందని, ఇప్పటికే ఈ సమస్య గురించి అనేకమైన అభిప్రాయాలు ప్రచురితం అవుతున్నాయని, అందువల్ల ఈ సమావేశం త్వరలో జరగడం మంచిదని తాను భావిస్తున్నానని రాజా ఘజ్నఫరలీఖాన్ అన్నారు.

ప్రభుత్వానికి అందింది

రాజాఘజ్నఫరలీ చెప్పిన ఈ అధిక్షేపణ నేడు భారత ప్రభుత్వ విదేశాంగశాఖ కార్యదర్శి ఎం. జె. దేశాయి ఇచ్చినట్లు, భారత ప్రభుత్వంవారు ఇప్పుడు దాన్ని పరిశీలిస్తున్నట్లు ఢిల్లీనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. పాకిస్థాన్ అధికారులు నూనా మాత్రేలో మాట్లాడుతూ పండితపంత్ ఈ ప్రకటనను గురించి విదేశాలవారికి అసలేమీ పాక్ ప్రధాని, భారతప్రధానిని కోరకలరని చెబుతున్నారు. కాశ్మీర్ ఇట్లా చేయగలదని సమస్యమీదాలేయే "ఆజాద్ కాశ్మీర్" అధ్యక్షుడు షేర్ అహ్మద్ ఖాన్ ప్రకటించారు.

వరంగల్లు రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫారం ఎత్తు హెచ్చింపు

బొంబాయి, జూలై 14: 1956-57 సంవత్సరంలో వరంగల్ స్టేషన్‌లో ప్లాట్‌ఫారం ఎత్తును పెంచటానికీ, వాండేడి, హువ్వగూడా, అమ్మగూడా స్టేషనులలో ప్లాట్‌ఫారంలమీద కప్పువేయించటానికీ సెంట్రల్ రైల్వే ప్రయాణీకుల సౌకర్యాల సంఘం నేడు నిశ్చయించింది. ఇంకా, వార్ధా, పూనా, మనీడ్ (బొంబాయి) మొదలైనవోట్ల సౌకర్యాల అభివృద్ధికి 8,23,900 అనీయుచేసే కార్యక్రమాలు ఆమోదించబడ్డవి.

ఆంధ్ర ఎలెక్ట్రికల్ డిపార్టుమెంటు
ఇంజనీరింగు ప్రదర్శనము
విశాఖపట్నం.

ప్రారంభం 1955 ఆగస్టు 19 వేది ఆంధ్రరాష్ట్రములోని మూడు జిల్లాలలో విశాఖపట్నము జనవరి నెల 19 వ తేదీనుండి ఒక నెలరోజులపాటు ఇంజనీరింగు ప్రదర్శనము జరుపబడును

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగుకు సంబంధించిన ప్రదర్శనపు విశేషములు, అనగా పవర్ ప్రొడక్షన్ పరికరాలు, విద్యుదుత్పత్తికు సంబంధించిన విశేషములు, పవర్ ట్రాన్సిమిషన్, ట్రాన్స్ఫార్మర్లు, ఇన్సులేషను, ఎలెక్ట్రికల్ టెస్టింగు, వ్యవసాయపు పంపుసెట్ ప్రదర్శనము, ఎలెక్ట్రికల్ డ్రైవు గ్రామీణ కుటీర పరిశ్రమలు, ఎలెక్ట్రికల్ హౌస్‌వైరింగు - మెటీరియల్స్, గృహోపకరణ సాధనములు, వీధి కాంతుల పరికరములు ట్రాన్స్ఫార్మర్ కేంద్రములు, ఎలెక్ట్రికల్ టెస్టింగు, ఎలెక్ట్రికల్ డ్రైవు, విద్యుదుత్పత్తి - మోటార్లు

తుంగభద్ర మెరక కాల్వను వెంటనే సాధించాలి

బడ్జెట్ చర్చను ముగిస్తూ ప్రతిపక్ష నాయకుని సూచనలు

కర్నూలు, జూలై 15. ఆంధ్ర అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిపాదనలపై జరుగుతున్న చర్చ నిన్న ముగిసింది. ఫలహార సంతరం ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు ప్రసంగించిన తర్వాత ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు సమాధానం చెప్పారు. (వీరి ఉపన్యాసం విడిగా ప్రచురించడమైంది).

గురువారం మధ్యాహ్నం ఫలహార సంతరం అసెంబ్లీ సమావేశమైనప్పుడు బడ్జెట్ పై చర్చ తిరిగి కొనసాగింది.

శ్రీ తేలప్రోలు లక్ష్మణరాయణరెడ్డి (అనపర్తి - కాం.):- గోదావరి ఆనకట్ట శంకుస్థాపన జరిపేయడంలేదు. ప్రమాదం సంభవించకుండా ఆనకట్టను పునర్నిర్మించడానికాగా కమిటీని నియమించాలి.

శ్రీ పీడిక్కా జగన్నాథం (పరవస్తు పేట - కాం.):- రాష్ట్ర ఆదాయాన్ని జిల్లాలవారీగా పేర్కొనాలి రాష్ట్రం సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతుంది. మంత్రులంతా జిల్లాలకు మకాం మార్చి అక్కడే ఉండాలి. ప్రతి జిల్లాకు ఒక ఆసుపత్రి ఏర్పాటు చేయడం కర్తవ్యం. ఇప్పుడు ఇవన్నీ లేవు. ఇవి లేకపోతే పరిపాలన సవ్యంగా సాగదు. ఇప్పుడు ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన సౌకర్యాలు చాలవు. ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం ఇవ్వడం ఇవ్వడం

గంటల పంచాంగం

శ్రీముఖనామ సం॥ ఆషాఢ బ॥ ఏకాదశి 1955 సం॥ జూలై 16 శనివారం
తి॥ ఏకాదశి 9.5-56 ద్వాదశి 2.56 తెల్లవారు 1-15 వర్జ్యం 18.0 ల 19-27 కు.
బ॥ త్రయోదశి జూలై 17 ఆదివారం
అ॥ త్రయోదశి 36-55 మృగ 22-47 వర్జ్యం 6-17 ల 7-48 కు.

ఆంధ్రపత్రిక

ఒక రోజుకు మించుకండి
పరులకు ఉపకారము కన్న మిక్కుడుగ నగి మ
కొరకంటె నవసేవకునికి
కలయందును పరమధర్మకలనుండెల్లన్
(మహాభారతము

శ్రీముఖనామ సం॥ ఆషాఢ బ॥ ఏకాదశి
శనివారం

దేశ ఆర్థికస్థితి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తరుగుబడ్జెట్లతో కాలక్షేపం చేస్తున్నా దేశఆర్థిక పరిస్థితులు తృప్తికరంగా వున్నట్లు రిజర్వుబ్యాంకు నివేదిక వెల్లడిస్తున్నది పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి 1952 వ సంవత్సరంలో కంటే నూటికి 13 రెట్లు పెరిగిందని, వ్యవసాయ రంగంలోనూ పంటలస్థితి చాలా తృప్తికరంగా వుందని ఈ నివేదిక సూచిస్తున్నది. ఇదేవిధంగా పలామణిలో వున్న ద్రవ్యం కూడా నూటికి ఏడువంతులు పెరిగింది అయినా ద్రవ్యోల్బణం ఫలితాలు కన్పించడం లేదని రిజర్వుబ్యాంకు నివేదిక తెలుపుతున్నది. 1955 మార్చి, ఏప్రిల్ నాళ్లలో వున్న పరిస్థితిని ఈ నివేదిక వివరించివుండవచ్చును. ప్రస్తుతం వస్తువుల ధరలను చూస్తే రిజర్వుబ్యాంకు నివేదిక విషయాలు వాస్తవ విషయాలకు భిన్నంగా ఉన్నవనే అభిప్రాయం కలుగుచున్నది.

అన్ని రంగాల్లోనూ ప్రజా పంపిణీ వస్తువుల ఉత్పత్తి చాలా తృప్తికరంగా పెరుగుతూ వున్నప్పుడు, ద్రవ్యోల్బణ ప్రమాదం యథార్థంగా లేకపోతే, తగ్గుతూ వస్తున్న ధరలు హఠాత్తుగా పెరగడానికి కారణం ఏమై వుంటుంది? క్రిందటినెల, రెండు నెలల్లో వస్తువుల, ధాన్యాల ధరలు తిరిగి పెరుగుతున్నవి మద్రాసునగరంలోనే ఈ పెరుగుదల విపరీతంగా వుంది. కొన్ని వస్తువుల ధరలు పెరగడానికి కారణం ఏమైనా కొంగం పెరిగినవి కొన్నిటి ధర పెట్టింపు అయినది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'బడ్జెట్ పద్ధతి' ఈ మార్పుకు కారణం కాదని నిరూపించడానికి తగిన ఆధారాలు కన్పించడం లేదు 1953-54 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో 87 కోట్ల రూపాయల లోటువుంటే 1954-55 సంవత్సరంలో, అదే 1955 మార్చి 30 తో అంతమైన ఆర్థిక సంవత్సరంలో, 200 కోట్ల రూపాయల లోటు ఏర్పడింది. 1955-56 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లలో దాదాపు 400 కోట్ల లోటు ఏర్పడి వుంది. చలామణిలోవున్న ద్రవ్యాన్ని హెచ్చు చేసి, ఈ లోటును తీర్చుకోవలసి వచ్చినప్పుడు దేశం ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని ఎదుర్కొనక తప్పదు. కనుకనే 1955 మార్చి 31 తర్వాత ధరల పెరుగుదల, తిరుగుదల్లో విపరీతమైన వ్యత్యాసం కన్పిస్తున్నది ద్రవ్యోల్బణ ఫలితాలు ప్రజల అనుభవానికి వచ్చినవో లేదో 1955 ఏప్రిల్ నుంచి కనీసం ఆరు మాసాలైనా ధరల గతిని పరిశీలించిన తర్వాతగాని చెప్పడం కష్టం. 1954-55 సంవత్సరంలో ధరలు తగ్గుతూవస్తున్నవని, ఒక స్థాయిలో స్థిరపడి పోగలవని ఆర్థికమంత్రులు హామీ ఇస్తూ వచ్చారు. 1955-56 ఆయవ్యయాల అంచనాలను ప్రతిపాదిస్తూ కూడా ఆర్థికమంత్రులు ఇదే అభిప్రాయాన్ని ప్రకటించారు. 1955-56 సంవత్సరం అంచనాల ప్రకారం ఖర్చులు ప్రారంభమై నూరాడు మాసాలైంది. ఇప్పుడు ధరలు ఒక స్థాయిలో స్థిరపడి వుండడం కన్పించడం లేదు. కాగా ధరలు తిరిగి పెరిగిపోతున్నవి. ఈ సంవత్సరం ప్రారంభంలో మొదటి వాలుగైదుమాసాలు ధరలు కొంతవరకు నిలకడగా వున్నవి కాని ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయినవి లోటు బడ్జెట్ లవల్ల ద్రవ్యోల్బణం ఏర్పడిదని, ధరల పెరుగుదల వుండదని క్రిందటి రెండుమూడు సంవత్సరాలుగా కేంద్ర ఆర్థికమంత్రి చెప్పుతూ వచ్చారు. వచ్చే రెండు మూడు మాసాల్లో ధరల గతిని రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు శ్రద్ధగా గమనించవలసి వుంటుంది. ధరలు ఇదేవిధంగా పెరుగుతూ పోయిన బడ్జెట్ విధానాలనుంచి మార్పు చేయవలసివుంటుంది, లేదా ధరలను అదుపులో వుండడానికి వంటనే చర్యలు తీసికోవలసివుంటుంది. రిజర్వుబ్యాంకువారి నివేదికను చూచి పరిస్థితులు చాలా సంతృప్తికరంగా వున్నవని సంతోషించి వర్తమాన పరిస్థితులను నిర్లక్ష్యంచేసే ప్రమాదం తప్పదు.

పన్నుల పునర్విచారణ అవసరం

నీటితీరువ, పల్లపు శిస్తుల హెచ్చింపుకు అసెంబ్లీలోని అన్ని పక్షాలవారూ వారి తీవ్ర అసమ్మతిని తెలియజేశారు అమ్మకం పన్ను వసూలు పద్ధతులను కట్టుదిట్టంచేసి, దుబారా ఖర్చులను పూర్తిగా తగ్గించి వేస్తే కొంతకాలం వరకూ కొత్త పన్నులను విధించవలసిన అవసరం వుండదని చాలామంది సూచించారు. అమ్మకం పన్ను వసూలును కట్టుదిట్టం చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉండవచ్చును. ఆ ఆలోచనను ఏ విధంగా ఆచరణలో పెట్టదలచినదీ గోపాలరెడ్డిగారువివరించలేదు. వసూలువద్ధతినికట్టుదిట్టం చేసి, ఈ శాఖలో అవినీతిని నిర్మూలించితే దాదాపు కోటి రూపాయిలవరకూ అదనంగా వసూలు అవుతుందని అందరూ చెప్పారు. ఇంతమాత్రం అవకాశం వున్నప్పుడు ప్రభుత్వం కొత్త పన్నులనుగురించి ఆలోచించి, ఈ విషయమై ఇటు రాష్ట్రాలు, అటు కేంద్ర ప్రభుత్వం జరిపే కృషిని సమన్వయించి బాధితులకు కలిగే బాధను తగ్గించవలసి వుంటుంది. కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ఈ పన్నులు విధించాలి. కాంగ్రెస్ మహాసభ నియమించిన కమిటీ నివేదికపై ప్రభుత్వం ఇంతవరకూ ఎట్టి నిర్ణయానికీ రాలేదు. ఆదాయాభివృద్ధి మార్గాలను అన్వేషించవలసిందే అట్టి అన్వేషణ సమగ్రంగా ఉండాలి అప్పుడే అర్థవంతమై ఫలిస్తుంది. ప్రభుత్వపరంగా నియమించిన నీటితీరువ, పల్లపు శిస్తు హెచ్చింపులను వెనుకకు తగ్గించాలని ఇది వరకే సూచించి యున్నాము. మంత్రివర్గం అన్నీ విచారించి సముచిత నిర్ణయానికి రాగలదని ఆశిస్తున్నాము

స్థానిక స్వపరిపాలన వ్యవహారాలు

కేంద్రమండలి కార్యవర్గంలో ఆంధ్రకు స్థానం

న్యూఢిల్లీ, జూలై 14: స్థానిక స్వపరిపాలన వ్యవహారాలను దృష్టిలో పెట్టి, సర్వతోముఖంగా అభివృద్ధి చేయడానికై అనుసరించదగిన విధానాలను ఆలోచించి, ఈ విషయమై ఇటు రాష్ట్రాలు, అటు కేంద్ర ప్రభుత్వం జరిపే కృషిని సమన్వయించి వారికి సూచించే నిమిత్తం కేంద్ర మంత్రిత్వ శాఖ నిర్వాహకవర్గం ఒకటి వెలసబోతున్నట్లు తెలియవచ్చింది.

దీనికి కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీమతి అమృతకౌర్ అధ్యక్షురాలు. బొంబాయి, పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, ఆంధ్ర, మైసూరు, పెప్సూ, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల స్థానిక స్వపరిపాలన శాఖల మంత్రులు ఇందులో సభ్యులు. కేంద్ర మంత్రిత్వ శాఖలో ఉద్యోగ కీలక కార్యదర్శిగా ఉంటున్న ఎ. వి. వెంకట సుబ్బన్ ఈ కార్యవర్గానికి మరూ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

కేంద్రమండలి మొదటి భేటీ జూలై 28 నుండి 30 వరకూ సిమ్లాలో జరుగుతుంది. ఇప్పటికే కేంద్ర మంత్రిత్వశాఖ ఈ కార్యవర్గం వెలువడ్డాలని తీర్మానించడం జరిగింది. ఇప్పుడు కేంద్ర మంత్రిత్వ ఒప్పచేప్పే వ్యవహారాలను మరూ ఈ కార్యవర్గం పరిశీలించ గలదని తెలుస్తున్నది.

రాజ్యాంగపరిషత్తు వాయిదా

న్యూఢిల్లీ, జూలై 14: పార్లమెంటు సమావేశమవుతున్నందు వలన రాజ్యాంగ పరిషత్తు ఆగస్టు 8 తేదీ తిరిగి అగస్టు 8 తేదీ తేదీదాకా వాయిదా పడుతుంది.

సైన్యాల కేంద్రీకరణ వార్త నిజం కాదు

న్యూఢిల్లీ, జూలై 14: పార్లమెంటు పరిశీలనకు తగ్గట్టుగా భారత ప్రభుత్వం సైన్యాలను కేంద్రీకరిస్తున్నదన్న వార్త నిరాధారమైనదని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు నేడు స్పష్టంగా ప్రకటించాయి. ఇప్పుడు భారత సైన్యాలను కేంద్రీకరిస్తున్నట్లు పార్లమెంటు ప్రచారం ప్రారంభించాయి.

'అస్పృశ్యత నిర్మూలనం' నిర్వచనం

కరాచీ, జూలై 14: పాకిస్థాన్ అస్పృశ్యత నిర్మూలనం అర్థికెన్సులో అస్పృశ్యతనంటే ఉన్న నిర్వచనాన్ని పరిశీలిస్తూ పాక్ గవర్నరు జనరలు నేడు ఇలా అర్థికెన్సును జారీచేశారు.

పూర్వం అర్థికెన్సులో ఇటువంటి స్త్రీల సుస్థితిలో ఉన్నప్పుడు మాత్రమే వారిని అధికంచేసుకోవాలని వాయుగూడా హిందూ స్త్రీలు గాని, నిమ్న స్త్రీలు గాని అయి వుండాలని వుంది. ఇప్పుడు యీ పరిస్థితుల్లో ముస్లిం మేతరులు అధికంలో ఉన్నవారినిగూడు స్వాధీనం చేసుకోవచ్చునన్న అర్థం ఉత్పన్నం అవుతున్నది.

గవర్నర్ జనరల్ తిరుగు ప్రయాణం

అడెన్, జూలై 14: పాక్ గవర్నరు జనరలు గులాంమహమ్మదు నేటి రాత్రి యిక్కడినుండి కరాచీకి తిరుగు ప్రయాణం అయిన జూలై 8 వ వచ్చారు.

ఆర్థికమంత్రి అవస్థలు

ఆర్థికమంత్రి, ముఖ్యమంత్రి అయిన నెదజాతి గోపాలరెడ్డిగారి సమాధానంతో బడ్జెట్ పై అసెంబ్లీ దర్బారు పూర్తి అయింది బారి సమాధానం ఎవరికీ తృప్తికరంగా వున్నట్లు లేదు!

ఏడేండ్ల తర్వాత స్వరాష్ట్రంలో సరిహద్దుగాంధి ప్రవేశం

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌కు ఘనంగా స్వాగతం ఇవ్వడానికి సన్నాహాలు

ముంబై, జూలై 14 ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ శనివారంనాడు ముంబై నుంచి పూణేకు బయలుదేరి వెడుతున్నారు. ఇది సుమారుగా 70 మైళ్లు ఈవలగా ఆటోకి బిడ్డిపద్ద వుంది. ఇక్కడనుండే ఈయన పరిహద్దు రాష్ట్రంలో ప్రవేశిస్తారు. ఇవ్వాళ్లి పాకిస్థాన్ ప్రభుత్వం ఈయనమీద వున్న ఈ నిషేధాన్ని తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

పరిహద్దు గాంధి తన అశ్రిత రాష్ట్రంలో ప్రవేశించి, కొన్నిరోజులు పేషావరులో గడుపుతారు. అనంతరం పర్వార్ యాత్రకు బయలుదేరి వెడతారు. ఇక్కడ ఎల్లచోట్ల వారి కేంద్రం వుంది. దీనికి పేషావరు సుధ్యదూరం 15 మైళ్లు.

నేడు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ 7 సంవత్సరాల క్రిందట తన్ను అరెస్టు చేసిన అనంతరం పాక్ ప్రభుత్వం ఏ విధంగా తన ఖుదాయీ ఖిద్మత్ గార్ సంస్థను జాతీయత చేసిందో వివరించారు. ఎల్లచోట్ల వారి మీదగాని, అయన పత్రిక "ఖుదాయీ ఖిద్మత్" మీదగాని ఇంకా ఏ నిషేధాలు అట్లాగే వున్నాయి. ఈ సమస్యపై సంబంధించి అన్ని అక్షరాలు ప్రభుత్వం కాజేసింది. ఇంకా దాన్ని ఇవ్వలేదు.

పరిహద్దు గాంధి నేడు ప్రధాన మంత్రి మహమ్మదాలీని ఆర్థిక మంత్రి చౌదరి మహమ్మదాలీని, అంతరంగిక శాఖామంత్రి జనరల్ ఇస్కందర్ మీర్జాను కలుసుకొని పర్వారు పాకిస్థాన్ ఏకీకరణలోన్ని గూర్చి తన భావాలు ఏమిటో వారికి తెలియజేశారు. అయన పని ఈపర్యటన మంత్రిమాత్రం ఇష్టం లేదు. ఇదిన్ని అతిరిక్త తెలియజేసి ప్రభుత్వం ప్రజల అభిమతం ఏమిటో తెలుసుకుని ప్రకటించి తీరాలి. తమవిషయాలనే ఆయన వారితో చెప్పారు. కలిసారంనాడు మధ్యలోపల ఇంకోసారి తమకు తన మంత్రులకు కలుసుకోగలరని తెలుస్తున్నది.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ పరిహద్దు రాష్ట్రంలో ప్రవేశించినప్పుడు అయనకు ఘనంగా స్వాగతం ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. పెషావరుకాలేజి, ముస్లిం ప్రజల పట్టణాలు, పల్లెలవాళ్లు తమ్మయత్నాలు చేస్తున్నారు. పరిహద్దు రాష్ట్రం అంతా గఫార్ ఖాన్‌పై విధించిన తొలగించడంకు మహా నిరసన మంగా వున్నట్లు తా రీతి వస్తున్నాయి. గ్రామాలనుంచి ప్రజలు అయన్ను స్వీకరించడానికి పెషావరుకు బయలు దేరుతున్నట్లు గూడా తెలుస్తున్నది. ఒకవారి రాష్ట్రంలో ప్రవేశించిన తర్వాత అయన రాష్ట్రం అంతటా పర్యటించగలరని గూడా అనుకుంటున్నారు.

రాజ్యాంగపరిషత్తు వాయిదా

న్యూఢిల్లీ, జూలై 14: పార్లమెంటు సమావేశమవుతున్నందు వలన రాజ్యాంగ పరిషత్తు ఆగస్టు 8 తేదీ తిరిగి అగస్టు 8 తేదీ తేదీదాకా వాయిదా పడుతుంది.

సైన్యాల కేంద్రీకరణ వార్త నిజం కాదు

న్యూఢిల్లీ, జూలై 14: పార్లమెంటు పరిశీలనకు తగ్గట్టుగా భారత ప్రభుత్వం సైన్యాలను కేంద్రీకరిస్తున్నదన్న వార్త నిరాధారమైనదని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు నేడు స్పష్టంగా ప్రకటించాయి. ఇప్పుడు భారత సైన్యాలను కేంద్రీకరిస్తున్నట్లు పార్లమెంటు ప్రచారం ప్రారంభించాయి.

ప్రధాని నెహ్రూ

ఢిల్లీలో పౌర సన్మానం ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూలై 14 బోయింగుటో రిమ్యు, రూపు యోరపీ జరాల పర్యటన ముగించుకొని, స్వదేశంవచ్చిన ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూకు ఉద్యోగ కార్యకలాపాలు ఉపక్రమించాయి. ఈ పౌరమంత్రం అయిన కేంద్ర మంత్రివర్గాన్ని మరూ పలు పరిపాలనా సంస్థలు ఇవాళ తమ

బందరు పురపాలక సంఘ వ్యవహారాలు

ప్రభుత్వ తీవ్ర అసంతృప్తి

బందరు, జూలై 18: బందరు పురపరిపాలన యే విధంగాను బాగులేదని తీవ్ర అసంతృప్తి తెలుపుతూ, ప్రభుత్వం ఒక శాసనం పంపింది.

15-1-55 తేదీన పురపాలక సంఘ కార్యనిర్వాహక అధికారి పంపిన నివేదికను పరిశీలించిన తరువాత ప్రభుత్వం దానిపై 3-6-55 న శాసనం పంపుతూ పురపరిపాలనపై తీవ్ర అసంతృప్తి తెలిపారు.

ఆ శాసనంలో యీవిధంగా ఉన్నది: అతిథి వసతులు తృప్తికరంగా లేవు. దాఖలాలు సరిగా లేవు. కార్యనిర్వాహక అధికారి పనితీరు అసంతృప్తికరంగా ఉన్నది. ఇతర ఉద్యోగులు ఉన్నప్పటికీ పనులు సరిగా జరగడం లేదు. ఆదాయం పెంచడానికి ప్రయత్నాలు జరగడం లేదు. ఆదాయం పెంచడానికి ప్రయత్నాలు చేయకపోవడం వల్ల ఆదాయం తగ్గుతోంది

నేడే చూడండి .... అశోక్ - పద్మా సు
శ్రోత్రపేయములతో పూర్ణశృంగారాలు—మనోహరమైన చిత్ర విచిత్రాలు
అద్భుతశౌర్యముల అనుపమగుణము కలిగించు
అల్ ఇండియా పిక్చర్సు

'హూర్-ఎ-అరబ్'
* శశికళ
* ప్రదీప్‌కుమార్
* చిత్ర
* వజ్రా
* గోపీ.
సంగీతం : సులాలుమహమ్మద్. • డైరెక్షన్ : పి. ఎస్. అరోరా.
మరియు 15-7-55 నుండి
శ్రీ - వేలూరు. .... రత్న - తెనాలి
జి ఎఫ్. డి. విడుదల.

West End 'IND' ALARM
you cannot buy a Better Timepiece!

Powerful 30-hour movement.
Heavy brass plates, whole solid hardened brass, axles and pinions hardened steel cut from the solid.
High tension Intermittent Alarm, intermittent or continuous by moving shift lever.
Height 6" Width 4¼"
CONTINUOUS-INTERMITTENT
Rs. 30
"ఇండ్" అలారం పైంపిన్, 30 గంటల కదలిక, నిండుగా కొట్టే అలారం, పటిష్టమైన నిర్మాణముగలిగి, సంపూర్ణంగా నమ్మతగి యున్నది మీదాకు తగినవెలగలది. "ఇండ్" అలారం పైంపిన్ విరకాలం క్రమంగా గంటలు మోగును. దీని అలారంపై సమయము ఆధారపడవచ్చును.
Write for FREE Catalogue.
WEST END WATCH CO.,
BOMBAY CALCUTTA

ప్రధాని నెహ్రూ రష్యా యాత్ర

రెండుభాగాలుగా వార్తా చిత్రం విడుదల

మద్రాసు, జూలై 14: భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సోవియెట్ యూనియన్‌కు చేసిన పర్యటనను చూపించే వార్తా చిత్రం మొదటభాగం గతవారంలో విడుదలకాగా, రెండవభాగం నేడు థియేటర్లలో విడుదల అయినవి. ఈ చిత్రాన్ని ఇలస చిత్రాలు వారు నేటి ఉదయం పాత్రికేయులకు ప్రత్యేక విశేషదృశ్యాలకు చూపించారు. మొదటి భాగంలో ప్రధాని శ్రీ నెహ్రూ మాస్కో చేరడం దగ్గిర్నించి బార్షియస్ రిపబ్లిక్ ముఖ్యపట్టణం త్బిలిసీ దర్శించడం వరకూ రెండవభాగంలో ఉక్రెయిన్ ముఖ్యపట్టణం కీవ్‌కు వెళ్లి మాస్కో చేరడం వరకూ చూపించారు. ప్రధాని శ్రీ నెహ్రూ దర్శించిన ముఖ్యస్థలాలు పోటెంకిన్ యూనియన్‌లో ఏమూరు మాటకు వల్లిపా ప్రజలు అయినకిచ్చిన క్రిమ్యోండమైన స్వాగతం ఈ చిత్రంలో విశదంగా కనిపిస్తాయి. మాస్కో, స్టాలిన్‌గ్రాడ్, యాల్టా త్బిలిసీ, తాష్కెంట్, లెనిన్‌గ్రాడ్ మొదలైన పట్టణ లేకాక, గ్రామీణప్రాంతాల దృశ్యాలు, ప్రకృతి దృశ్యాలు కూడా కొంతెంగా కనిపిస్తాయి ప్రధాని గౌరవార్థం ఏర్పాటుచేసిన ఉక్రెయిన్ నృత్య ప్రదర్శనాలు కూడా ఈ చిత్రంలో చూడవచ్చును

ఈ చిత్రంతో పాటు తూర్పు ఆసియా దేశాల పరిస్థితిధారం చూపే చిత్రం జాతీయ గ్రంథాగారం (నేషనల్ లైబ్రరీ), మంచిచేయబడి (గుడ్ మేనర్స్) అనే చిత్రాలు కూడా చూపించారు

అభివృద్ధి ప్రణాళిక

శ్రీయం. వెంకటరంగయ్య ఉపన్యాసం

మద్రాసు, జూలై 14: "జిల్లా ప్రజలందరికీ కనీసపు ప్రాథమిక అవసరాలగు తిండి, బట్ట, గృహవసతి మున్నగునవి లభించినపుడే దేశము సుభిక్షముగా నున్నదని చెప్పవచ్చును. ఈ సుభిక్షతను సాధించడానికి భారతప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలద్వారా అధికోత్పత్తి సాధించి, నిరుద్యోగ సమస్యను తీర్చవలసి వుంటుంది" అని ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య గత అదివారం విల్లుపాకం ఆంధ్ర సంఘంలో "భారతదేశ అభివృద్ధి ప్రణాళిక" అనే విషయముపై సూర్తి ఉపన్యసించారు. ఆయన ఇంకా యిలా చెప్పారు. "ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఆహార పదార్థముల లోటు సమస్యను తీర్చి స్వయంసమృద్ధి సాధించడానికి కృషి జరిగింది. ఇందులో మొదట ప్రణాళికలో ప్రారంభించిన పథకాలన్నీ బాధకములైన కావేరీ లోయ ఫిత్రిగేషన్ పథకము, కుంభిద్ర, మాచ్ ఖండ్ మున్నగు ప్రజాపయోగమగు నీటి పారుదల పథకాలక్రింద యింకా పని జరుగుతూ వస్తుంది. ఆహార సమస్య సాధించిన తర్వాత ప్రభుత్వరంగపు పారిశ్రామికాభివృద్ధిపైపుకు వెళింది అందుకే భారీ పరిశ్రమలకు తోడు ఆకర్షక పరిశ్రమలను కుటీరపరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ సమస్య తగ్గించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. రెండవ ప్రణాళికకు మొత్తం రు. 7000 కోట్లరూపాయలు ఖర్చు చేయబడునని అందులో ఈ డబ్బు ప్రజలనుండి పన్నులద్వారాగాని ఋణములద్వారాగాని అప్పులద్వారాగాని సేకరించవలసి యున్నది. ప్రజలు దేశసుఖశ్రేయస్సుల్లో అభివృద్ధిరాంకు కాక్కు కలిగేలాగు కాగ్యాగము చేసి తొడ్పడినతో మనము కలలుగనే పోషణిస్తు సమాజ వ్యవస్థ సాధన అత్యంత శీఘ్రతాలో సాధింపగలము అని అన్నారు.

భారత దేశానికి ప్రత్యేక యంత్రాలు

నిర్మిస్తున్నట్లు మాస్కో ప్రకటన

లండన్, జూలై 14: భారత దేశంలో విద్యుత్ పారిశ్రామిక నిపుణులు నిర్మించవలసిన ఉక్కు కర్మాగారానికి గాను, అణువు తత్త్వ పరిశీలనలకు అనుగుణంగా పుంజేటట్లు జాతి యంత్ర పరికరాలు తయారు చేయబడుతున్నవని మాస్కో రేడియో ప్రకటించింది. ఈ విషయాన్ని నెహ్రూ శాస్త్ర యంత్ర నిర్మాణ కర్మాగారం డైరెక్టరు తెలిపారట.

కృష్ణా సిమెంటుపనివారి కోర్కెలు

కాకినాడ, జూలై 11: కృష్ణాసిమెంటుసిబ్బందీ, కార్మికుల సంఘ కార్యవర్గం ఇటీవల సమావేశమై యీ క్రింది తీర్మానాలను ఆమోదించింది: సిమెంటుకంపెనీల కనీసవేతనాల సంఘంలో ఈ సంఘానికికూడా ప్రాతినిధ్యాన్ని ప్రభుత్వం కలిగించాలి. మంగళగిరి ఉన్నతిపాఠశాలలో చదువుతున్న కార్మికుల పిల్లలకు ఇచ్చే ఉపకారవేతనాన్ని ఏర్పాటు చేయాలి. కార్మికులు పనిచేసే కార్మికుల పాఠశాలల్లో పనివారికి ఫ్యాక్టరీ సమీపంలో ఇండ్లస్థలాలు కలిగించాలి.

ప్రతిభాపరిశీలక సంఘం

కేంద్ర సమాచారమంత్రికి సూచన

విజయవాడ, జూలై 12 ఆంధ్రదేశంలో సంగీత శాస్త్రంలో ప్రవీణులను, మూలమూలల ఇంతవరకు ప్రచారంలో లేనివారిని రేడియో ద్వారా శ్రోతలకు పరిచయం చేయుటకుగాను ప్రతిభా పరిశీలక సంఘము నొకటి ఏర్పాటు చెయ్యాలని సూచిస్తూ కేంద్ర సమాచారశాఖమంత్రి శ్రీ బి. వి. కేస్కర్‌కు గుంటూరు ఆంధ్ర సంగీత తిరుపుల కార్యదర్శి శ్రీ పారుపల్లి రామమూర్తిగారు ఒక విజ్ఞప్తి పంపించారు. ప్రస్తుతంవున్న "ఆడిషన్" పద్ధతి తృప్తికరంగా లేదని, కొందరు విద్వాంసులకు ఇది చాలా యిబ్బందికలుగచేస్తున్నదని, కనుక మూడు మూడు సమస్యా గాయకులను పిలిపించి రెండు యాడిషన్లు వారిగానం విని, తిరువారి వారికి పారితోషికం యిచ్చేవిధంగా, అర్హతను బట్టి, అలా చేయవచ్చునని వారు పేర్కొన్నారు. ప్రాథమిక సంగీత పథకాలు, లలితకళా సంఘములు ఇచ్చే పరీక్షలు పరిశీలించాలని, జాతీయ ఉత్సవాలను, కార్యక్రమములను ఆకాశవాణి ప్రసారంచెయ్యాలని చూడవారు సూచించారు.

దక్షిణాదిభాషల కవుల రచనలను ఉత్తరాదిని, ఉత్తరాదిభాషల కవుల రచనలు దక్షిణాది భాషలలోను, ప్రసారం చేసి పరస్పరం అవగాహన చేసుకోవడానికి తోడ్పడం చెయ్యాలని సూచించారు. వివిధ భాషలనుంచి ప్రముఖ రచనలను జాతీయభాష హిందీలో ప్రచురించడానికి సమాచారశాఖ పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ అధ్వర్యంలో ఒక ప్రత్యేక అనువాద సంఘాన్ని నియమించాలనికూడ వారు సూచించారు. (స్వ. వి.)

సర్పవరం గ్రామ అభివృద్ధికి ప్రారంభం

కాకినాడ, జూలై 11: సర్పవరం గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు మొన్న వైద్య శాఖా డైరెక్టరు మేజరు కె. ఎస్. రావుగారు ప్రారంభోత్సవం జరిపారు. కాకినాడలోని పంచాయతీ సంస్థల అన్నీ ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేయటానికి జిల్లాకలెక్టరు శ్రీ మదప్ప అధ్యక్షుడుగానూ, టి. కె. వి. శాస్త్రిగారు కార్యదర్శిగానూ ఒక సంఘాన్ని ఈమధ్యనే ఏర్పాటు చేశారు.

గ్రామాభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ సమయంలో కె. వి. రమణ, కె. శివగోపం, డాక్టరు జోగారావు, శ్రీమతి కె. వి. టి. కె. శాస్త్రిగారలు మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల భవనానికి జిల్లాకలెక్టరు శంకుస్థాపన చేశారు. పదాశివరావుగారి పతీమణి క్రీడా విశ్రాంతి కేంద్రాన్ని ప్రారంభించారు. డాక్టరు ఎస్. అమ్మన్న పంతులుగారు వైద్యసహాయ కేంద్రాన్ని, వి. పద్మనాభరావుగారు పాలకేంద్రాన్ని తెరిచారు.

యువశిబిర నిర్వాహకుల శిక్షణా కేంద్రం

కడప, జూలై 18: యువజన శిబిర నిర్వాహకుల శిక్షణాకేంద్రానికి పురపాలక సంఘ కమిషనరు పి. కాగభూషణంగారు మే 17 తేదీన ప్రారంభోత్సవం జరిపారు. ఈ కేంద్రంలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 40 మంది ఉపాధ్యాయులు, పాఠశాల డిప్యుటీ ఇన్‌స్పెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు శిక్షణను పొందుతున్నారు. పురపాలకసంఘ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వై. వి. సుబ్బయ్య స్వాగతమిచ్చారు. ఈ కేంద్రాధికారి శ్రీ కె. నరసింహారావు, సహాయాధికారి శ్రీ ఎస్. సుందరిధరరావు విన్న ప్రత్యేక విశేషములను కేంద్ర ఏర్పాటును చూపారు. కేంద్రాధికారి పత్రికావిలేఖరులతో "పిల్లలూ పెద్దవారల నాడలో ఒక తీటను నిర్మించడానికి కేంద్రంగూడ నుంది" అన్నారు. కేంద్రం 15 రోజులపాటు నడుస్తుంది. (స్వ. వి.)

రైల్వే గార్డుల సంఘం

గుంతకల్లు, జూలై 12: దక్షిణరైల్వే గారులు, డ్రైవర్లు మొదలయిన ఉద్యోగుల సంఘ వార్షిక యీనెల 10 వ ఎ. సుబ్బరామయ్యగారి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి ఆర్. వి. రామకృష్ణ రాజుగారు వార్షిక ప్రారంభించారు. ఈ శాఖ ఉద్యోగుల వేతనాలను ఎక్కువ చేయవలసిందిగా అధికారులను కోరుతూ తీర్మానాలు చేశారు. రైల్వే బోర్డులో జాతీయ రైల్వే పని వారల ప్రముఖ్య జరపనున్న సంప్రదింపులలో యీ సంఘం ప్రతినిధులుగా పాల్గొనడానికి ఇద్దరు గారులను, ఇద్దరు క్లర్కులను ఎన్నుకొన్నారు.

ఆంధ్ర సెక్రటేరియట్ బృందం నాటకప్రదర్శన

కర్నూలు, జూలై 18: మద్రాసు కళాకర్షక శ్రీశ్రీ ప్రకాశకు ఆఫీసర్ క్లబ్బులో సభ్యత్వం చేసిన సందర్భంలో, ఆంధ్ర సెక్రటేరియట్ బృందం వారు "డాక్టర్ ప్రొఫెసర్ ఎటిక్" (వైద్యశాస్త్రవిద్యార్థి) అనే నాటక ప్రదర్శించారు. నాటకంలో శ్రీ వి. కె. రాజారావు, కుమారి లక్ష్మి ఎస్, శ్రీ పి. జగన్మోహనరావు, ఎం. అప్పారావుగార్లు పాల్గొన్నారు.

నిమ్మకూరులో వైద్య సహాయ కేంద్రం

బందరు, జూలై 11: బందరు-కైకలూరు మార్గంలోని నిమ్మకూరులో పంచాయతీ గ్రామసీమ ఆరోగ్యపరిషత్ జిల్లా వైద్యశాఖాధికారి గోవిందరాజులుగారు ప్రారంభోత్సవం చేశారు. బందరు ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యం కైకలూరులోని యీ కేంద్రానికి జిల్లా అభివృద్ధి కార్యక్రమాల సంఘాధ్యక్షురాలు శ్రీమతి అయోషా అబుల్ కాదర్ ప్రారంభోత్సవం చేశారు. నిమ్మకూరు పంచాయతీ అధ్యక్షుడు ఎస్. అరుణుడుగారు సభికులకు స్వాగతమిచ్చారు

డా॥ పి. అర్జునరావు, శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి, డా॥ కె. వి. ఆర్. శర్మ, డా॥ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య, డా॥ పి. ఎస్. ఫణిపతిరావు, డా॥ పి. సుబ్బారావు, జిల్లా ప్రణాళికల శాఖాధికారి శ్రీ రాయప్రోలు రామమూర్తి ప్రసంగించారు. డాక్టరు జయలక్ష్మి 15 మందిని పరీక్షించి మందులు ఇచ్చారు. ఈ బృందం ప్రతిఆదివారం నిమ్మకూరువెళ్ళి అక్కడివారికి వైద్యసహాయం చేస్తారు. సుబ్బారావుగారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసింది.

సామర్లకోటకు పురపాలక సంఘావశ్యకత

కర్నూలు, జూలై 18: సామర్లకోట పంచాయతీని పంట పురపాలక సంఘంగా మార్చాలని ఒక రాయబార వర్గం ఈ రోజున స్థానిక సంస్థలమంత్రి డాక్టరు ఎ. వి. జాగన్నాథరావు, పరిశ్రమలమంత్రి కళా వెంకటరావుగారలను కలుసుకుని విజ్ఞప్తి చేశారు.

సామర్లకోట పట్టణ కాంగ్రెస కమిటీ కార్యదర్శి సూర్యనారాయణరావు ఎ. ఎస్. శర్మ, ఎమ్. ఏ. నాథుడిగారిలు జనాభా సుబ్రహ్మణ్యేశ్వర మిల్లుగారి వాయకశ్వాసన మంత్రులను కలుసుకున్నారు. రెండవ ప్రణాళికలో సామర్లకోటకు సంబంధించిన ఈ క్రింది పనులను చేర్చవలసిందిగా విజ్ఞప్తిలో కోరారు: మంచినీటి, మురుగునీటి పథకం, రైల్వేలైన్ క్రాసింగుపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, పశువైద్యశాల నిర్మాణం, పెద్ద అసుపత్రి ఏర్పాటు, బీదవారల గృహనిర్మాణ సహకార సంఘం ఏర్పాటు, ఉన్నత పాఠశాలను పశ్చిమార్థ పాఠశాలగా మార్చుదల, కాకినాడ కాలువను బాగా లోతుగా తవ్వటం.

కొవ్వూరు అప్పర్

కర్నూలు, జూలై 18: శ్రీ వి. కోటయ్య, శ్రీ ఎస్. వేమయ్య ప్రణాళికల మంత్రి వెంకటరావుగారిని కలుసుకొని కొవ్వూరు కాలువపై హెడ్ వర్క్సు అప్పర్‌ని ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఈవిషయం అలోచిస్తామని మంత్రి చెప్పారు.

ఉత్తరం వ్రాసి దొంగతనం

కొండకూరు, జూలై 14: 'మీ అయన ఫలానాచోట చాలా సుఖంగా వున్నాడు' అని పుత్తరం వ్రాసి అది చూసుకొని ఆయిలాలు అదుర్దాలో ఇల్లు కాళీ పెట్టివళ్ళగా, ఆ ఇంట్లోపడి దోచుకోబోయిన వృత్తాంతం ఒకటి తెలియవచ్చింది. పైగా ఈ దొంగలు పడుతూ పడుతూ ఆయింటి ద్వారబంధానికి విప్పంటించి పోయారు. ఇది జరిగింది. చుక్కూరు నలూరులో (యు. ప్రె.)

నిర్మాణ కార్యక్రమ ప్రాముఖ్యం

కలకత్తా, జూలై 14. ఈసారి ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నడంలో వారి వారి నిర్మాణాత్మక కార్యక్రమ కృషి, దృష్టిలో వుంచుకొని నిర్ణయాలు చెయ్యడం జరుగుతుందని కాంగ్రెసు కార్యదర్శి శ్రీసుబ్బారాయుడు నేడు ఇక్కడినుంచి ఒరిస్సాకు బయలు దేరిపోతూ చెప్పారు.

వచ్చే ఎన్నికలకు కాంగ్రెసు అప్పుడే సన్నాహాలను ప్రారంభించేశారని, రామకాంగ్రెసు సంఘాలు అందజేసే నివేదికలనుబట్టి కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం జరుగుతుందని, అది ఎట్లా జరగాలో త్వరలోనే కాంగ్రెసు అధిష్ఠానవర్గం నిర్ణయిస్తారని సూడా అయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

రహస్యాయి నోట్లు

న్యూఢిల్లీ, జూలై 18: ఇక మంచి రాసున్న దూపాయి నోట్లపై హెచ్. ఎం పటేల్ సంతకం ఉంటుందని కేంద్ర ఆర్థికశాఖ నేడు ఒక ప్రకటన చేశారు. శ్రీ పటేల్ ప్రస్తుతం ఈ శాఖ కార్యదర్శిగా వుంటున్నారు

ఇంతకు పూర్వం, ఇప్పుడూ సూడా శ్రీ కె. జి. అంబెగావోకర్ సంతకంతో ఈ నోట్లు చలామణిలో వుంటున్నాయి. ఇప్పుడు ఈయన ఆ కార్యదర్శి పదవినుంచి తొలగి, శ్రీ పటేల్ కార్యదర్శి కావడంవల్ల, శ్రీ పటేల్ సంతకంతో కొత్త నోట్లు చేస్తున్నారు. ఈ నోటు ఏమీ అల్పమైన మార్పులతో తప్ప అంతా పూర్వం నోటులాగానే వుంటుంది ఈ కొత్త నోట్లు వచ్చినా, శ్రీ అంబెగావోకర్ సంతకంతో వున్న నోట్లు అంతా పూర్వం కార్యకార్యదర్శులుగా వున్నవారి సంతకాలతో వున్న నోట్లుసూడా చెల్లుతాయి.

ప్రభుత్వేతర విద్యా సంస్థలే బాగున్నాయి

స్థానిక సంస్థలమంత్రి అభిప్రాయం

అనంతపురం, జూలై 12: ప్రభుత్వం నడిపే పాఠశాలలకంటె, ప్రభుత్వేతర సంస్థలు నడిపే పాఠశాలలలోనే విద్యార్థులకు శిక్షణ, విద్య చక్కగా అలవడటానికి వీలున్నదనే స్థానిక సంస్థల మంత్రి డా॥ వి. బి. జాగ్యోరరావుగారు అన్నారు

పాయిబాబా జాతీయోన్నతి పాఠశాల విద్యార్థులు తిలిదండ్రుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇలా చెప్పారు విద్యార్థులలో దైవభక్తి, దేశభక్తి పెంపొందించటంలో ఈ పాఠశాల ఉత్తమ స్థాయిని అందుకున్నందుకు ప్రశంసిస్తున్నాను. పరీక్షా ఫలితాలలో జిల్లాలో ప్రథమ స్థానం, రాష్ట్రంలో మూడవ స్థానం ఆక్రమించింది. ఇలాంటి సంస్థకు దాతలు ఉదారంగా విరాళాలు యివ్వాలి. త్వరగా ఈ పాఠశాల కళాశాలగా రూపొందగలదని ఆశిస్తున్నాను.

పాఠశాల ధర్మకర్త ఎస్. అడివాలాయణరావుగారు, ధనాభావంవల్ల పాలక వర్గం బాధపడుతోందని, ప్రభుత్వం, ప్రజలు సహాయపడాలని కోరారు

జిల్లా కలెక్టరు కె. కొండలరావు, వి. జోగప్పగారిలుకూడా ఉదారంగా ఈ సంస్థకు విరాళాలు యివ్వాలని వారలకు విజ్ఞప్తిచేశారు.

డా॥ జాగ్యోరరావుగారికి మొదటి వార్షికోత్సవాలు సమర్పించిన విజ్ఞప్తిలో ఇలా కోరారు. రైల్వేస్టేషన్ 5 కిమీ దూరాన ఉన్న రోడ్డుపై ఒక కాలనీ ప్రణాళిక ఏర్పాటు చేయించాలి. కొత్తగా కళ్ళే ప్రసూతి ఆసుపత్రిలో వైద్యసహాయానికూడా ఏర్పాటు చేయాలి.

మంత్రి ఈ విషయంలో తగిన చర్య తీసుకుంటానన్నారు. స్వ. వి.

బొబ్బిలి ఫ్యాక్టరికి చెరకు

కర్నూలు, జూలై 17: శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజా శ్రీ వి. అదినారాయణ శ్రీ ఎం. సత్యనారాయణరాజు (ఎం. ఎల్. ఎ. ముఖ్యమంత్రిని కలుసుకొని బొబ్బిలి సందర్భాన్ ఫ్యాక్టరీ యజమానులు ముగడ నిమ్నతలపై బూరంగిపూడి మరియు గ్రామాలలో రైతులవద్దనుంచి చెరకు తీసుకొనేట్లు ప్రోత్సాహం చేయాలని, ఆ గ్రామాలను పదేళ్ళు ఫ్యాక్టరీ యజమానులు మినహాయిస్తే రైతులకు విపరీతమైన నష్టం వాటిల్లుతుందని విన్నవించారు. ఈవిషయం పూర్తుగా పరిశీలిస్తానని మంత్రి సమాధానం యిచ్చారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్

వాల్తేరు, జూలై 18: ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్ అసాధారణ సమావేశం, జూలై 27 వ తేదీ ఉదయం 8.30 గంటలకు శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి విహార్‌లో జరుగుతుంది. దర్శనీయాంశాలలోని తీర్మానాలకు సవరణలు సంపాదించదలచు కొన్నవారు జూలై 21 వ తేదీ సాయంకాలం 4 గంటలలోగా పంపాలి.

ఢిల్లీకి రంగాగారి ప్రయాణం

ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాలపై చర్చలకు

విజయవాడ, జూలై 18: కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఢేబర్ పంపిన ఆహ్వానంపై ఎన్. జి. రంగాగారు, యీరాత్రి ఢిల్లీకి ప్రయాణమై వెడుతున్నారు.

కృష్ణకోర్ పార్టీ కాంగ్రెసులో విలీనమైన అనంతరం ఆంధ్రలో కాంగ్రెసుకు సంబంధించిన వ్యవహారాలన్నింటిని, ముఖ్యంగా, ప్రదేశ్ కాంగ్రెసు బాధ్యతత్వంలో జరిపిన మార్పులను గురించి, ఉభయులు చర్చించవలసినట్లు తెలుస్తున్నది.

అజ్జంపూడి పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

కర్నూలు, జూలై 18: స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు జనరల్, గన్నవరం తాలూకా అజ్జంపూడి గ్రామపంచాయతీబోర్డు అధ్యక్షుణ్ణి ఆ పదవి నుండి తొలగించుటకు ఉత్తర్వు చేశారు

టిక్కెట్లు లేని రైల్వే స్టేషన్లు

ప్రయాణీకుల యిక్కట్లు

తెనాలి, జూలై 12: విజయవాడ నుండి తెనాలివరకూ, తెనాలినుండి రేపల్లెవరకూ మధ్యనగల రైల్వేస్టేషన్లలో టిక్కెట్లు దొరకట దుర్విధముగా నున్నది అసలు రైల్వే బుక్కింగు కార్యాలయాలలో టిక్కెట్లు లేవు. ప్రయాణీకులు బాబాయిక్కట్లు పడుతున్నారు. తెనాలి రైల్వేస్టేషనులో ప్రయాణీకులు 10 మంది కలసినట్లే కాగితంమీద వ్రాసి యిస్తున్నారు. ప్రయాణీకులు రైల్వే అధికారులతో మొర పెట్టుకున్నప్పటికీ అతీ, గతీ కనుక్కు సేవాలు లేకున్నారు. ప్రయాణీకులు కార్యాలయిల్లలతో రైల్వేస్టేషనలో పడిగాపులు చేయవలసివస్తున్నది. రైల్వే అధికారులను కనుక్కొగా మేనుండి రూపు వస్తయి లేదంటున్నారు.

(స్వ. వి.)

హైదరాబాదు స్టేట్ బ్యాంకు

హైదరాబాదు స్టేట్ బ్యాంకు చట్టముక్రింద పద్దుల బాధ్యత పరిమితముగ స్థాపింపబడినది.

చెల్లించబడిన మూలధనము	...హాలీ రు	75,00,000
రిజర్వు ఫండు	...హాలీ రు	76,00,000
డిపాజిట్లు, 30-9-1954 నాటికి	హాలీ రు.	16,48,35,000

కేవలం పైబడి యిచ్చేదల అల్లాకొనియున్న తన ఆఫీసులద్వారాను, ఇండియాలో అన్నిచోట్లగల తన కరస్పాండెంట్లద్వారాను సంపూర్ణమైన బ్యాంకింగ్ సర్వీసును సమకూర్చుచున్నది.

హెడ్ఆఫీసు: హైదరాబాదు (దక్కన్)

బొంబాయిలో ఆఫీసులు:

ఫోర్టుబ్రాంచి. జెవేరీబజార్‌బ్రాంచి: మండ్వీబ్రాంచి

న్యూ ఇండియా అస్యూరెన్సు బిల్డింగు, మహాత్మాగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి - 1.

బంకర్‌హిల్ భవన్. 80/82, మీర్జా స్ట్రీట్, బొంబాయి 3.

282-270, వల్లభ్ వీధి, జవేరీబజారు, బొంబాయి - 2.

మద్రాసు ఆఫీసు:

41, లింగిచెట్టి వీధి.

హైదరాబాదు సంస్థానములోని ఆఫీసులు:

ఆదిలాబాదు, కొరంగాబాదు వీర్, ఖమ్మంగిరి, నిజామాబాద్, పోచంపాడు, సిద్దిపేట (వత్తర్ గల్లి), సర్మాబాదు. జనరల్ బజారు (సికింద్రాబాదు) గద్వాల్, గుల్బర్గా, హింగోలి, జెడ్చర్ల, జగిత్యాల్, జాల్నా, జనగామ, కరీంనగర్, కమ్మంమెట్టు, కోవిల్ కొత్తగూడెం, లాతూర్, మహబూబ్‌నగర్, మహబూబ్‌గంజ్ (హైదరాబాదు), మంచిరియాల్, మాజావత్, మునిరాబాదు, నాందేడ్, నారాయణ్‌పేట పల్గొండ, నిజామాబాద్, ఉస్మానాబాద్. పర్భని, పర్లివైజనాథ్, పెద్దపల్లి, పూర్ణి, రాయచూరు, సైదాబాద్, సికింద్రాబాదు, సెక్రటేరియట్ పే ఆఫీసు, (హైదరాబాదు), సూర్యాపేట, సుల్తాన్ బజారు (హైదరాబాదు), తాండూరు, ఉద్గీర్, ఉట్నూరు, వైజాపూర్, వరంగల్, యాదగిరి, జహీరాబాదు.

అన్నిరకములైన విదేశమారకపు వ్యాపారము చేయబడును

వర్తమాన వివరములు, డిపాజిట్లకు ఇచ్చిన హెచ్చింపబడిన శేష్ట్ల బ్యాంకు యొక్క ఏ బ్రాంచివద్దనుండిగాని పొందండి.

కె. పి. ఆర్. మీనన్,
మానేజింగ్ డైరెక్టర్,



Printed and Published for Nageswara Rao Estates Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6&7 Thambu Chetty St., Madras-1. Editor S. Sambhu Prasad.